Andhra Jyothi Dt 15/03/14.

## మెట్రో రైల్ పనుల కారణంగా..

# నల్గొండ చౌరస్తా-చాదర్‌ఘాట్ వరకు రోడ్డు అభివృద్ధి

## మెట్రో రైల్ ప్రాజెక్టు ఎండీ ఎన్‌వీఎస్ రెడ్డి

చాదర్‌ఘాట్: మలక్‌పేట నల్గొండ చౌరస్తా నుంచి చాదర్‌ఘాట్ వరకు జరుగుతున్న మెట్రో రైల్ పనుల కారణంగా ఇరువైపులా రోడ్డును మరింత అభివృద్ధి పరిచేందుకు చర్యలు చేపడుతున్నట్లు హైదరాబాద్ మెట్రో రైల్ ప్రాజెక్ట్ ఎండీ ఎన్‌వీఎస్ రెడ్డి తెలిపారు. శుక్రవారం ఆయన వివిధ శాఖలకు చెందిన అధికారుల బృందంతో నల్గొండ చౌరస్తా నుంచి చాదర్‌ఘాట్ వరకు జరుగుతున్న మెట్రోరైల్ పనులను పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నల్గొండ చౌరస్తా వద్ద ఇటీవల విద్యుత్ కేబుల్ నిర్మాణం కోసం రోడ్డును సగం వరకు తవ్వినందున ఆ రోడ్డు మెట్రోరైల్ ప్రాజెక్ట్ నిధులతో అభివృద్ధి పరిచేందుకు రూ.20 లక్షలు వెచ్చిస్తున్నట్లు తెలిపారు. ప్రస్తుతం ఎన్నికల కోడ్ ఉన్నందున ఎన్నికల కమిషన్ అనుమతి మేరకు రోడ్డు పనులను కొనసాగిస్తానని తెలిపారు. చాదర్‌ఘాట్ దర్వాజ వద్ద మూసీ పరివాహక ప్రాంతంలో మెట్రో రైల్ నిర్మాణంతో ఏళ్ల క్రితం నిర్మించిన దోబీఘాట్‌లు కూల్చివేతకు గురవుతున్నందున వారికి ప్రత్యామ్నాయ ఏర్పాట్లు చేసినట్లు ఎండీ ఎన్వీఎస్ రెడ్డి తెలిపారు. దోబీఘాట్లతోపాటు వారి అవసరాల మేరకు కమ్యూనిటీ హాల్‌ను కూడా నిర్మించనున్నట్లు ఆయన చెప్పారు. రిసీవింగ్ సబ్‌స్టేషన్ నిర్మాణానికి శివాజీ బ్రిడ్జి కింద ఉన్న వంద దోబీఘాట్‌ల నుంచి రెండు మెట్రో పిల్లర్‌ల నిర్మాణం జరుగుతుండడంతో అక్కడి రజకులకు ప్రత్యామ్నాయ ఏర్పాట్లు చేసినట్లు తెలిపారు. వంద దోబీఘాట్‌లకు గాను 50 దోబీఘాట్‌లను అక్కడే స్థానికంగా నిర్మిస్తున్నట్లు చెప్పారు. మిగతా 50 దోబీలకు ఉప్పల్‌లో ఎకరం స్థలాన్ని కేటాయించినట్లు ఎండీ వివరించారు.



మలక్‌పేట నల్గొండ చౌరస్తాలో మెట్రో పనులను పరిశీలిస్తున్న మెట్రోరైల్ ప్రాజెక్ట్ ఎండీ రెడ్డి